మహబూబ్‌నగర్ నాగర్‌కర్నూల్ జోగులాంబగద్వాల్ నారాయణపేట వనపర్తి

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

17వ వసంతంలోకి



## గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణకు

# అన్ని ఏర్పాట్లు పూర్తి

- కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు
- రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచాలి
- జూన్ 12 నాటికి ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు సిద్ధం
- జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్, గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ,ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళిక- ఎరువులు %ు% విత్తనాల లభ్యత,మిషన్ బగీరథ యొక్క ఇంటి ఇంటి సర్వే. పలు అంశాలు పై, జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్,సీతారామారావు , పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్, జిల్లాలో తీసుకున్న చర్యల గురించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కి వివరించారు. జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించేందుకు అన్ని వసతులను సిద్ధం చేశామన్నారు.ప్రభుత్వం సూచనల మేరకు పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్తు, టాయిలెట్స్, త్రాగునీరు ఉండే విధంగా ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 18 గ్రూప్ వన్ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, 5 221 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రంలో అభ్యర్థులకు కావలసిన సదుపాయాలను ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. పరీక్షా నిర్వహణలో ఈ మేరకు అభ్యర్థుల సంఖ్యను పరిగణలోకి తీసుకొని అందుకు అనుగుణంగా పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు అక్కడ ఎలాంటి ఇబ్బందులు, పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా, ప్రశాంతంగా పరీక్షలు రాసేలా అన్ని రకాల చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు. అలాగే జిల్లా అధికార యంత్రాంగం, లైజనింగ్, అసిస్టెంట్ లైజనింగ్ అధికారులు అప్రమత్తంగా ఉండటంతో పాటు నిబంధనలన్ని ఖచ్చితంగా అమలయ్యేలా చూడాల్సిందిగా ఇప్పటికే వారికి సూచించామని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు ఇబ్బందులు పడకుండా ముందుగానే అన్నిరకాల సదుపాయాలను, వసతులను చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఖరీఫ్ కార్యాచరణ

మిగతా 2లో

## ఇంటింటి నల్లా కనెక్షన్ సర్వేను

# వారం రోజుల్లోపు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**నారాయణపేట, మేజర్ న్యూస్:** మిషన్ భగీరథ పథకానికి సంబంధించి ఇంటింటి నల్లా కనెక్షన్ సర్వేను మిషన్ భగీరథ మొబైల్ యాప్ ద్వారా వారం రోజుల్లోపు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో మిషన్ భగీరథ ఏంట్రా ఈఈ, జిల్లా పంచాయతీ అధికారి, ఎంపీడీవోలు ఎంపీలు, మిషన్ భగీరథ ఇంజనీర్ల తో ఏర్పాటుచేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్ని నివాసాలకు మిషన్ భగీరథ కొళాయి కనెక్షన్లు ఉన్నాయో ? ఇంకా ఎవరికైనా కొళాయి కనెక్షన్ ఇవ్వాల్సి ఉందా ? కొత్తగా ఇళ్ళు కట్టుకునే వాళ్లకు ఇవ్వాల్సిన కనెక్షన్లు ఎన్ని ఉన్నాయని వివరాలతో కూడిన పూర్తి సమాచారంపై జిల్లావ్యాప్తంగా సర్వే చేపట్టాలని సూచించారు. ఈ సర్వేను మొక్కుబడిగా చేయకుండా ప్రతి ఇంటికి వెళ్లి ఇంటి యజమాని, కుటుంబసభ్యులతో పాటు అదార్ నెంబర్, కులం, మహిళా,పురుషుల వివరాలు, అలాగే మిషన్ భగీరథ నీటి సరఫరాకి సంబంధించిన ఫోటోలను యాప్ లో పొందుపరచాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకొని ఇంటింటి సర్వేను వారం రోజుల్లోపు పూర్తిచేసే విధంగా ప్రణాళికను రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ మిషన్ భగీరథ సర్వేకు నలుగురు మాస్టర్ ట్రైనర్లు అందుబాటులో ఉంటారని, మిషన్ భగీరథ ఇంజనీర్లు కూడా సర్వే సమయంలో అందుబాటులో ఉండాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, మిషన్ భగీరథ ఈ ఈ రంగారావు, ఇంచార్జ్ జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి, అన్ని మండలాల ఎంపిడిఓ లు, ఎంపీఓలు పాల్గొన్నారు.



## లాభసాటి వ్యవసాయంపై

# రైతులకు అవగాహన కల్పించాలి

- జిల్లా పరిషత్ చైర్మన్ లోక్‌నాథ్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** రైతులు అధిక దిగుబడులు సాధించి లాభసాటి వ్యవసాయం చేసే విధంగా అవగాహన కల్పించాలని జిల్లా పరిషత్ చైర్మన్ రాకాసి లోక్ నాథ్ రెడ్డి సూచించారు.గురువారం జడ్పి సమావేశ మందిరంలో జరిగిన 3, 4వ స్థాయి సంఘం సమావేశాలకు జడ్పి చైర్మన్ అధ్యక్షత వహించారు. 3వ స్థాయి సంఘ సమావేశంలో వ్యవసాయ అనుబంధ శాఖల పై చర్చ జరుగగా నాల్గవ స్థాయి సంఘ సమావేశంలో విద్యా వైద్యం పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో చాలా సారవంతమైన భూములు, వ్యవసాయానికి అనువైన వాతావరణం ఉంటుందనీ దీనిని సద్వినియోగం చేసుకొని రైతులు అధిక దిగుబడితో పాటు లాభసాటి వ్యవసాయం చేసేవిధంగా రైతులను అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. రానున్న రోజుల్లో వ్యవసాయం చేసే రైతులు కనుమరుగు అయ్యే ప్రమాదం ఉందని, దీనిని అధిగమించడానికి విద్యార్థులను క్షేత్రస్థాయిలో వ్యవసాయం పైఅవగాహన కల్పించాలన్నారు. వచ్చే తరం యువత వ్యవసాయాన్ని ఆధునిక సాంకేతికతతో లాభసాటి వ్యవసాయం చేసేవిధంగా ఇప్పటి నుంచే చొరవ తీసుకోవాలని సూచించారు. పామాయిల్, పప్పు ధాన్యాలు, కూరగాయలు వంటి పంటల వైపు రైతులను మళ్లించాలని అందుకు రైతు వేదికలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వరి కొయ్యాలను కాల్చకుండ సేంద్రియ ఎరువులు తయారు చేసుకోవాలని సూచించారు. భూసారం పెంచి, ఆధునిక సాంకేతికతతో వ్యవసాయ ఉత్పత్తులలో దేశం స్వయం సమృద్ధి సాధించే విధంగా వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. రైతులు వ్యవసాయ రుణాలు రెన్యువల్ చేసుకోకుంటే 11 నుండి 12 శాతం వడ్డీ వేస్తారని దానితోపాటు సిబిల్ స్కోర్ పడిపోయి బిడ్డల చదువులకు సైతం బ్యాంకులు రుణాలు ఇవ్వరని అన్నారు. అందువల్ల వ్యవసాయ రుణాలు రెన్యువల్ చేయించాలని ఇందుకు బ్యాంకులు సైతం ముందుకు వచ్చి వడ్డీ తీసుకొని రుణాలు రెన్యువల్ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ ను ఆదేశించారు. పంటల బీమా పై రైతులకు అవగాహన కల్పించి అన్ని పంటలకు భీమా చేయించాలని తెలిపారు. వనపర్తిలో కూరగాయలు నర్సరీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా వచ్చే హరిత హారం కొరకు సన్నద్ధం కావాలని సూచించారు. అధికారులు తమ వద్ద ఉన్న వనరులతో రైతులకు మేలు చేయాలని సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. జడ్పి సి.ఈ.ఓ. యాదయ్య, జడ్పి వైస్ చైర్మన్ వామన్ గౌడ్, పెద్దమందడి జడ్పీటీసీ రఘుపతి రెడ్డి, ఆత్మకూరు జడ్పీటీసీ శివరంజని, జిల్లా వ్యవసాయ అధికారి డి.చంద్రశేఖర్, ఉద్యాన వన జిల్లా అధికార సురేష్, మత్స్య శాఖ అధికారి లక్ష్మప్ప, పశు సంవర్ధక శాఖ అధికారి కే. వేంకటేశ్వర రెడ్డి, భూగర్భ జలాలు అధికారి మోహన్, లీడ్ బ్యాంక్ మేనేజర్ అమోల్ పవార్ తదితరులు పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లలందరిని బడిలో చేర్పించాలి

- జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు, బడి ఈడు పిల్లలందరిని బడిలో చేర్పించాలనే ధృడ సంకల్పంతో బడిబాట కార్యక్రమం నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. గురువారం గద్వాల లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నుండి పాత బస్టాండ్ వరకు విద్య శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన బడి బాట కార్యక్రమంను జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ర్యాలీ ప్రారంభించి అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరానికి గాను చదువుకు దూరమైన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించడమే ప్రభుత్వం ఉద్దేశం అని అన్నారు. జూన్ 6 నుండి 19 వరకు నిర్వహించే బడిబాట కార్యక్రమంను జిల్లా యంత్రాగం సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతను వివరిస్తూ, ఇంటింటి ప్రచారం చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో సాధించిన ప్రగతిని వివరించాలన్నారు. ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు, నాణ్య మైన మధ్యాహ్నం భోజనంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లోనే ఆటపాటలతో విద్యను అందించడం జరుగుతుందని, బడి బయట పిల్లలను గుర్తించి బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంను విజయవంతం చేస్తూ రోజు వారి కార్యక్రమాలలో భాగంగా 7వ తేదీన -బడి ఈడు పిల్లల ఇళ్లను సందర్శించాలి.

మిగతా 2లో

## అన్ని ఏర్పాట్లు పూర్తి

(మొదటిపేజీ తరువాయి)

ప్రణాళికకు సంబంధించి ఎరువులు, విత్తనవిక్రయ దుకాణాలలో స్టాక్ నిల్వలలో తేడా, ఇతర వివరాల నమోదులో లోటుపాట్లు కలిగిన దుకాణ డీలర్ పై కేసు నమోదు చేయాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గల అన్ని ఎరువులు, విత్తన విక్రయ దుకాణాలలో వ్యవసాయ, రెవెన్యూ, పోలీసు అధికారులతో కూడిన బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ వివరించారు. నకిలీ, నాసిరకం విత్తనాలు, ఎరువుల కారణంగా ఎక్కడ కూడా ఏ ఒక్క రైతు నష్టపోకుండా క్షేత్రస్థాయిలో పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ఈమేరకు పక్కా ప్రణాళికతో సాగుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు, అందుబాటులో ఉండేలా అన్ని చర్యలు తీసుకున్నామని రాష్ట్ర ప్రభుత్వప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కి వివరించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠశాలల పునః ప్రారంభం జూన్ 12 నాడే ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు అందించాలన్న లక్ష్యంతో చర్యలు తీసుకుంటున్నాము. మహిళా సంఘాలతో యూనిఫామ్స్‌ను స్టిచ్చింగ్ పూర్తి చేసి సిద్ధం చేసాం. విద్యార్థులకు ఒక జత దుస్తులు అందించేందుకు చర్యలు తీసుకుంటనాము అని తెలిపినారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో ఆయా శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలందరిని బడిలో చేర్పించాలి

(మొదటిపేజీ తరువాయి)

8 నుండి 10వ తేదీ వరకు కరపత్రాలతో ఇంటింటి ప్రచారం, అంగన్వాడీ కేంద్రాల సందర్శన, డ్రాప్ ఔట్స్ పిల్లలను గుర్తించి, బడిలో చేర్పించుట (సిడబ్ల్యూఎస్ఎన్) ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి సమీప భవిత కేంద్రాల్లో చేర్పించాలి. 11వ తేదీన సమీక్ష నిర్వహించి 6 నుండి 10వ తేదీ వరకు జరిగిన కార్యక్రమాలపై గ్రామసభ, నమోదు కానీ బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించడం 12వ తేదీన పాఠశాల పునః ప్రారంభం అవుతునందున కావున తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి ఏఏపీసి కమిటీలచే చేపట్టిన పనులను ప్రజా ప్రతినిధుల ద్వారా ప్రారంభిస్తూ పాఠ్య, నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ చేయాలన్నారు తదుపరి కార్యక్రమాలపై ప్రణాళికద్ధంగా చేయాలనీ అన్నారు. 13వ తేదీన ఎఫ్ ఎల్ ఎన్ /ఎల్ఐపి నిర్వహించాలి. 14వ తేదీన సామూహిక అక్షరాభ్యాసం, బాల సభ, 15వ తేదీన విలీన విద్యా దినోత్సవం మరియు బాలిక విద్యా దినోత్సవం నిర్వహిస్తామన్నారు. 18వ తేదీన తరగతి గదుల డిజిటలీకరణపై అవగాహన మరియు మొక్కల పెంపకం ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కలిగించాలన్నారు. 19వ తేదీన అన్ని తరగతుల విద్యార్థులకు వివిధ క్రీడలను నిర్వహిస్తూ క్రీడా దినోత్సవం జరపాలని ఆయన తెలియజేశారు.అనంతరం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నెలకొన్న వివిధ సమస్యలను ఉపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వీటిపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఓ ఇందిర, డివైఎస్ఓ ఆనంద్, గద్వాల్ మున్సిపల్ కమిషనర్ శంకర్ సింగ్, ఏంఈఓ సురేష్, విద్యాశాఖ అధికారులు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విత్తన దుకాణాలలలో తనిఖీలు



**వనపర్తి రూరల్, మేజర్ న్యూస్:** పట్టణంలోని విత్తన దుకాణాలలోమండల టాస్క్ ఫోర్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల లో పట్టణంలో గల విత్తన, పురుగు మందుల, ఎరువుల అమ్మకాలకు సంబంధించిన రిజిస్టర్లు, రసీదులు పరిశీలించారు. రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొన్నప్పుడు వారికి ఖచ్చితంగా రసీదులు ఇవ్వాలని దుకాణ యజమానులకు సూచించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలని అమ్మాలని సూచించారు. రసీదులు ఇవ్వకుండా అమ్మినట్లయితే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ తనిఖీలలో మండల వ్యవసాయ అధికారి కురుమయ్య, పట్టణ ఎస్సై జయన్న, డిప్యూటీ తాసిల్దార్ జయసింహ, ఎఎస్ఐ బుచ్చయ్య పాల్గొన్నారు.

## ప్రారంభమైన బడి బాట కార్యక్రమం



**మదనాపురం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని తిరుమలాయపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పంచాయతీ సెక్రెటరీ శ్రీమతి యశోద ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ బడిబాట కార్యక్రమాన్ని గ్రామంలోని అన్ని వర్గాల వాళ్ళు సహకరించి విజయవంతం చేయాలని కోరారు .అనంతరం బడిబాటకు సంబంధించిన ప్రతిజ్ఞ చేశారు . పాఠశాల చైర్మన్ కావేరి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు పావన చంద్రశేఖర్, పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్, వివో లీడర్స్ అరుణ, పద్మ పాల్గొన్నారు.

## ఢిల్లీకి బయలుదేరిన డీకే.అరుణకి అభినందనలు తెలిపిన బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి



**నర్వ మేజర్‌న్యూస్:** మహబునగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి నూతనంగా ఎంపీగా గెలిచిన డీకే.అరుణ ఈనెల 8 వ తారీకున దేశ రాజధాని ఢిల్లీలో నరేంద్ర మోదీ సమక్ష్యంలో పార్లమెంట్ సభ్యురాలిగా ప్రమాణం చేయడానికి ఢిల్లీకి బయలుదేరుతున్న డీకే అరుణమ్మకి పుష్పగుచ్చము ఇచ్చి అభినందనలు తెలిపిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్‌రెడ్డి. మాతా జోగులాంబ అమ్మవారి ఆశీస్సులతో 18వ లోక్సభలో కొలువుదీరే కేంద్ర మంత్రి వర్గంలో స్థానం సంపాదించుకొని, కేంద్ర మంత్రిగా తెలంగాణాలో అడుగుపెట్టాలని ఆ దేవుని కోరుకుంటూ శుభాభివందనములు తెలిపిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి.

## బడి బాట ప్రారంభం



**కృష్ణ మేజర్‌న్యూస్:** విద్యా శాఖ ఆదేశాల మేరకు మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం అధ్వర్యంలో గురువారం బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఖాన్ దోడ్డిలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బృందం, గ్రామస్తుల అధ్వర్యంలో బడిబాట ప్రారంభించి విద్యార్థలచేత పురవీధుల్లో గుండా తిరుగుతూ భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ఢి. శేఖర్ మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతీ ఒక్కరు చదువుకోవాలని, చదువుకునే హక్కు ప్రతీ ఒక్కరికి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాఘవేంద్ర, శివరాజ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ దుకాణం సరస్వతి, గ్రామ మాజీ సర్పంచ్ జయలక్ష్మి తిప్పయ్య, మాజీ ఉపసర్పంచ్ జి శ్రీనివాస్,అశోక్, దత్తు, ఆనంద్ ,మహాదేవ్, వెంకటేష్, జ్యోతి ,నరసింహులు, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సూర్య ఎఫెక్ట్

## ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన టాస్క్‌ఫోర్స్ అధికారులు



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** పెద్దమందడి మండలంలోని వివిధ గ్రామాలలో గల ఫర్టిలైజర్ షాపులను గురువారం మండల టాస్క్ఫోర్స్ అధికారులు తనిఖీలు చేశారు. గురువారం సూర్య దినపత్రికలో పెద్దమందడి మండలంలో వ్యవసాయ శాఖ ఉందా? ఉంటే పని చేస్తుందా... అనే శీర్షికన వార్త ప్రచురితం కావడంతో అందుకు స్పందించిన మండల వ్యవసాయ శాఖ అధికారి సైదులు యాదవ్ , హెడ్ కానిస్టేబుల్ శాంతన్న మండలంలోని ఆయా గ్రామాలలోని ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. షాపులలో విక్రయిస్తున్న విత్తనాలను , ఫర్టిలైజర్ ను పరిశీలించారు. స్టాక్ రికార్డులు, తదితర వాటిని పరిశీలించారు. నకిలీ విత్తనాలను రైతులకు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## నీట్ ఎంట్రన్స్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి ఘన సన్మానం



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** నీట్ ఎంట్రెన్స్ (వైద్య విద్యా) లో అత్యంత ప్రతిభ కనబరిచి 457 మార్కులు సాధించిన వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి కార్మికురాలు ఉషా కూతురిని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్. సిపిఐ వనపర్తి పట్టణ కార్యదర్శి జి.రమేష్ లు ఘనంగా సన్మానించి అభినందించారు. వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సంవత్సరాల పాటు పారిశుధ్య కార్మికురాలిగా పనిచేస్తున్న దళిత సామాజిక వర్గానికి చెందిన అత్యంత నిరుపేదరాలు ఉషా కుమార్తె వైద్య విద్యలో అత్యధిక మార్కులు సాధించడం అభినందనీయమని అన్నారు.పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## మూల్యాంకనంలో దోషాలను నియంత్రించాలి

### - క్యాంపు అధికారి డా.శ్రీధర్ సుమన్ - స్క్రూటినైజర్లకు ప్రత్యేక సూచనలు




**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** ఇంటర్మీడియేట్ స్పాట్ వ్యాల్యువేషన్ క్యాంపులో సబ్జెక్టుల వారీగా స్క్రూటినైజర్లు మూల్యాంకనంలో దోషాలను నియంత్రించాలని క్యాంప్ అధికారి మరియు జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా. శ్రీధర్ సుమన్ అన్నారు. గురువారం తెలుగు, ఇంగ్లీష్, సంస్కృతం, సివిక్స్, గణితం, ఫిజిక్స్, ఎకనామిక్స్ ఏడు సబ్జెక్టుల స్క్రూటినైజర్లకు తగు సూచనలిస్తూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పాట్ వ్యాల్యువేషన్ క్యాంపులో విధులు నిర్వహించేవారు బోర్డు నిబంధనల మేరకు అతి జాగ్రత్తగా మూల్యాంకనం చేయాలని అన్నారు. బాలుర జూనియర్ కళాశాలలో స్పాట్ వ్యాల్యుయేషన్ క్యాంపులో కీలక విధులు నిర్వర్తిస్తున్న వ్యాల్యువేషన్ అధికారుల వివిధ రిజిస్టర్లను, వసతులను, పని తీరును పరిశీలించి ఎగ్జామినర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. మొదటి స్పెల్ మూల్యాంకన సిబ్బంది నియామకం తో పాటు మూల్యాంకనంలో తరచుగా ఏర్పడుతున్న దోషాలను నివారించాలని బోర్డు సూచనల మేరకు స్క్రూటినైజర్లు బబ్లింగ్ దోషాలు, పోస్టింగ్, టోటలింగ్ లోపాలు తదితర అంశాల పట్ల అతి జాగ్రత్తగా విధులు నిర్వహించాలని, ఎక్కడైనా సందేహం వస్తే ఛీఫ్ ఎగ్జామినర్లను సంప్రదించాలని తెలిపారు. మూల్యాంకన సిబ్బంది క్యాంపు వేళలను ఖచ్చితంగా పాటించాలని ఉదయం 10 గం. ల నుండి సాయంత్రం 5 గం. ల వరకు ఉదయం 15 పేపర్లు, మధ్యాహ్నం 15 పేపర్లు మదింపు చేయడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సిబ్బంది తమ-తమ సెల్ ఫోన్లను ఛీఫ్ ఎగ్జామినర్ల వద్ద ఉంచాలని, మూల్యాంకన సమయంలో సెల్ ఫోన్లలో మాట్లాడరాదని సూచించారు. అనధికార వ్యక్తులు క్యాంపులో తిరగరాదని, సిబ్బంది అందరూ తప్పనిసరిగా ఐడెంటిటీ కార్డులు ధరించాలని సూచించారు. ఆయా జిల్లాల్లో మూల్యాంకన సిబ్బందిని తప్పక రిలీవ్ చేసేలా జిల్లా అధికారులు కళాశాలలకు తగు ఆదేశాలు జారీ చేయాలని, బోర్డు ద్వారా నియామకం అయి, రిలీవ్ చేయని కాళాశాలలకు నోటీస్ లు జారీ చేసి పెనాల్టీలు విధించడం జరుగుతుందని, ప్రభుత్వ, ప్రభుత్వ రంగ, ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపాళ్లు అధ్యాపకులను సకాలంలో మూల్యాంకన కేంద్రానికి పంపించాలని సూచించారు. ఈ సమావేశంలో ఛీఫ్ కోడింగ్ అధికారి రాజేశ్వర్ రావు, ప్రిన్సిపాళ్లు భగవంత చారి,ఉమా మహేశ్వర్, అధ్యాపకులు రవీందర్, ఏసీఓలు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF HON'BLE III ADDL DISTRICT JUDGE:: MAHABUBNAGAR**

GWOP No: 5 of 2024

Between:
Sabavath Govind Naik
…Petitioner
And
Whom so ever it may concern
.. Respondent

**NOTICE**

To,
To Whom so ever concerned
... Respondent

The above petition was filed U/s 10 of Guardians and wards act for permission of the court to sell the share of petitioner in the petition schedule property by the petitioner. The above case stands on 11/06/2024 before the above court, if anybody is having any objection on the said property, they may submit their claims or objections before the above court on the said date at 10.30 AM, if no objections are received the matter will be decided on the material available on record.

**SCHEDULE PROPERTY**

Plot No 24 in Sy No 562/A5, 562/A4 and 562/A2 admeasuring 160 Sq Yards with boundaries East: Plot No 9; West: 20" feet road; North: Plot No 23 and South: 25 feet Land vide Doc No: 2155/2019 located at Devarkadra Village and Mandal

**"By the order of the Court"**

**G KARTHIK** B.Tech.,LL.B,
Advocate, H.No.7-4-5/2,
Venkateshware colony, Mahabubnagar.

## ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తనగల గ్రామానికి చెందిన వీరయ్య ఆపరేషన్ కొరకు రెండు లక్షల ఎల్ఓసి కాపీని అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు. వారి కుటుంబ సభ్యులతో అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు గజేందర్ రెడ్డి. శ్రీనివాస్ రెడ్డి .మహేష్. రమేష్. నరసింహ. బి ఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గంలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పాత ఇల్లు మట్టి ఇళ్లలో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని సూచించారు. అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.

## పదరలో వర్షం కురవడంతో ఊరట చెందిన రైతులు

**పదర, మేజర్‌న్యూస్:** పదర మండల కేంద్రంలో పరిధిలోని గ్రామాలలో బుధవారం రాత్రి వర్షం కురవడంతో రైతులు ఎంతో ఊరట చెందారు, ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే సరిపడు వర్షం కురవడంతో రైతులు తమ తమ వ్యవసాయ పొలాలలో చదును చేసుకున్నారు, అయితే గత నాలుగు రోజుల క్రితం కురిసిన వర్షానికి రైతులు పత్తి విత్తనాలను నాటుకున్నారు, బుధవారం రాత్రి వర్షం కురవడంతో విత్తనాలు మొలకెత్తడానికి ఈ వర్షం ఎంతో ఉపయోగపడింది, అయితే పంట రుణాలకు బ్యాంకు అధికారులు పంటల ఇన్సూరెన్స్ తీసుకుంటున్నారు కానీ అతివృష్టి అనావృష్టి కారణంగా పంట దిగుబడి రాక పంట నష్టపోయినప్పుడు ఇన్సూరెన్స్ అమలయితే ఎంతో ఉపయోగం ఉంటుందని రైతులు అంటున్నారు, ఈ ఖరీఫ్ సీజన్ నుండైనా సాగుచేసిన అన్ని పంటలకు పంటల ఇన్సూరెన్స్ అమలయ్యే విధంగా అవసరమైన చర్యలు తీసుకొని ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## డ్రైవర్ నిర్లక్ష్యం : తప్పిన ప్రమాదం



**ఐజ.మేజర్ న్యూస్ :** తూముకుంట గ్రామం లో గురువారం ట్రాక్టర్ డ్రైవర్ ట్రాక్టర్ను నిర్లక్ష్యంగా నడపడంతో విద్యుత్ స్తంభం విరిగిపోయింది. దీనివల్ల గ్రామస్తులకు పెద్ద ప్రమాదం తప్పింది గ్రామ పంచాయతీ సెక్రెటరీ డ్రైవింగ్ అనుభవం లేని వ్యక్తిని డ్రైవర్గా నియమించడం వల్లే ఇలాంటి ప్రమాదాలు సంభవిస్తున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. డ్రైవర్ ఇష్టానుసారంగా డ్రైవింగ్ చేస్తాడని అందువల్లే ప్రమాదం జరిగింది సమయానికి అక్కడ ప్రజలు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది ఏదైనా ప్రాణనష్టం జరిగి ఉంటే ఎవరు బాధ్యులని ఇలాంటి వారిని ట్రాక్టర్ డ్రైవర్గా సెక్రెటరీ నియమించడం ఎంతవరకు సమంజసం అని మును ముందు ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే తప్పనిసరిగా డ్రైవర్ ను మార్చాల్సిందేనని అనుభవం ఉన్న వారిని మాత్రమే ట్రాక్టర్ డ్రైవర్ గా నియమించాలని గ్రామస్తులు అన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో భాగంగా 0-5 సంవత్సరముల పిల్లలను అంగన్వాడీ సెంటర్ లో మరియు 6-14 సంవత్సరముల విద్యార్థులను ప్రాథమిక పాఠశాల లో చెర్పించి వారి బంగారు భవిష్యత్తు కు బాటలు వేయలని మన మండల సమాఖ్య అధ్వర్యంలో సి సి జయరాజ్,రాములు, పంచాయతీ సెక్రటరీ, జిహెచ్ఎం, వివోఏ2 పద్మ, గ్రామ సంఘము-2 అధ్యక్షులు ఖాజబీ మరియు సరోజమ్మ మరియు స్వయం సహాయక మహిళా సంఘాల లీడర్ లు మరియు సభ్యులు పాల్గొని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

# వడ్డేమాన్‌లో వైభవంగా శనీశ్వర స్వామి జయంతోత్సవం





**బిజినపల్లి మేజర్‌న్యూస్:** వైశాఖ అమావాస్య రోజును శనేశ్వర జయంతి గా పరిగణిస్తారని, నవగ్రహాలలో శనీశ్వర స్వామి న్యాయాధిషుడిగా వ్యవహరిస్తారని నందీశ్వర శనేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి తెలిపారు. బిజినపల్లి మండల పరిధిలోని వడ్డమాన్ గ్రామంలో గురువారం అమావాస్య రోజు శాస్త్రోక్తంగా శనేశ్వర జయంతి ఉత్సవం నిర్వహించారు. ఆలయంలో తెల్లవారుజామున స్వామి వారికి ప్రత్యేకంగా వేదమంత్రాలతో శనేశ్వర హెూమం, తిల అభిషేక పూజలు నిర్వహించారు. జన్మ రిత్యా గోచార రీత్యా శని గ్రహదోష పరిహారము నివృత్తి కొరకు జమ్మి చెట్టు సమిధలతో హెూమాన్ని, శనేశ్వర మూలమంత్రాన్ని అర్చక స్వాములచే 19వేలసార్లు జపించారు. ఈ క్రోధి నామ సంవత్సరంలో శనీశ్వర స్వామి వారు మంత్రిగా వ్యవహరిస్తున్నారని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా కాపాడాలని ప్రత్యేక పూజలు చేశారు. జన్మరత్యా గోచార రీత్యా ఏలినాటి, అర్థాష్టమ, అష్టమ శని దోష పరిహారానికి వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు స్వామివారిని దర్శిశించుకుని ప్రత్యేకంగా తిలతైల అభిషేక పూజలలో పాల్గొన్నారు. శనేశ్వర స్వామి ప్రభావంతో వివాహం ఆలస్యమగుట, వృత్తిలో సమస్యలు,వ్యాపార అభివృద్ధి లేకపోవడం, శారీరక ఆరోగ్య సమస్యలు ఏర్పడడం, ఆర్థిక నష్టం, తీవ్రఅప్పులు, మానసిక ఒత్తిడికి గురికావడం, అనేక బాధలు కలగడం,వంటి లక్షణాలు ఉంటాయని అన్నారు.గ్రహబాధలు తొలుగుటకు శనేశ్వర స్వామిని శక్తి మేరకు పూజించాలని, మంత్ర జపం జపిస్తూ దోష పరిహార పొందాలన్నారు.ఈ అమావాస్య రోజు గ్రహ కూటమి ఏర్పడిన సందర్భంగా వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బ్రహ్మసూత్రం గల పరమశివుని దర్శించి అభిషేకాలు అర్చనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వి. గోపాలరావు కమిటీ సభ్యులు వీరశేఖర్, ఆలయ అర్చకులు ఉమ్మయ్య,విశ్వరాధ్య, జయంత్ కుమార్,సిబ్బంది గోపాల్ రెడ్డి వివిద ప్రాంతాల చెందిన భక్తులు మహిళలు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి : హెచ్ఎం శేఖర్



**లింగాల, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని లింగాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్ అన్నారు. గురువారం లింగాలలో ప్రొఫెసర్ జయ శంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా కరపత్రాలను విడుదల చేస్తూ అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలలోవిద్యాశాఖ పెంపు కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పిస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నిరుపేదలకు ప్రభుత్వం విద్య పరంగా చేతనందిస్తూ ఉచిత పుస్తకాలు, నోట్ బుక్కులు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం తదితర వాటిని విద్యార్థులు సద్వినియోగపరుచుకొని ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చాలని కోరారు. బాల కార్మిక వ్యవస్థ, బాల్యవివాహాలను నిర్మూలించాలన్నారు. పాఠశాల విద్య బాలల హక్కు అని పిల్లలంతా తప్పనిసరిగా బడిలో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్వతాలు పాల్గొన్నారు.

## దారి తప్పిన దుప్పిని కాపాడిన గ్రామస్తులు







**అమ్రాబాద్ మేజర్ న్యూస్:** అమ్రాబాద్ టైగర్ ఫారెస్ట్ నుంచి దారి తప్పి వచ్చిన చుక్కల దుప్పిబి కే తిరుమలాపూర్ గ్రామానికి వచ్చినది అది గమనించిన కుక్కలు వెంబడిస్తుండగా గ్రామస్తులు చూసి ఆ దుప్పిని కాపాడారు అనంతరం ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చి నారు ఫారెస్ట్ అధికారులు బికె తిరుమలపూర్ గ్రామానికి చేరుకొని ఆ దుప్పికి కొంచెం గాయం జరగడంతో దానికి వైద్యం చేసి దుప్పిని మళ్లీ అడవిలోకి పంపించినారు ఈ సంఘటన స్థలానికి డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ లక్ష్మీకాంతరావు సెక్షన్ ఆఫీసర్ నాగేష్ బీట్ ఆఫీసర్ గోపాల్ ఫారెస్ట్ వచర్స్ రిస్క్ టీం అందరూ కలిసి ఆ చుక్కల దుప్పిని కాపాడి అడవిలోకి పంపించారు

## బడికి పిల్లలను పంపండి వారి భవితకు బాటలు వేయండి







**పెంట్లవెల్లి, మేజర్ న్యూస్:** బడిబాటలో భాగంగా నేడు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల పెంట్లవెల్లి ఉపాధ్యాయ బృందం నరసింగరావు వల్లి రామాపురం గ్రామంలో తల్లిదండ్రులను కలిసి విద్యార్థులను పాఠశాలలో చేర్పించుకొనుటకు తెలంగాణ ప్రభుత్వము ఏర్పాటు చేసినటువంటి మధ్యాహ్న భోజనము ఉచిత దుస్తులు ఉచిత పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు హాస్టల్ సౌకర్యము స్కాలర్షిప్లు బస్సు సౌకర్యం మొదలగు విషయాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ విద్య యొక్క అవగాహనను తెలియజేస్తూ పాఠశాలలో చేర్చుకొనుటకు తల్లిదండ్రుల సమ్మతి తీసుకోనైనది ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సివి రావు ఉపాధ్యాయులు, అల్వాల అర్జున్ గౌడ్, జగన్ మోహన్‌రెడ్డి, శ్రీనివాసులు, మధు శర్మ మొదలగువారు పాల్గొన్నారు.

## బడిబాట 2024-25 కార్యచరణ నిర్వహణ



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడిబాట కార్యక్రమానికి ధరూర్ ప్రధానోపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులందరితో కలిసి సమావేశం ఏర్పాటు చేయనైనది. ఈ సమావేశాల్లో ముఖ్యంగా చర్చించిన అంశాలు. బడి ఈడు పిల్లలందరినీ బడిలో నేర్పించాలి. విలేజ్ ఎడ్యుకేషన్ అప్డేట్ చేయాలి. అడ్మిషన్ రిజిస్టర్లో పెన్ నెంబర్ కచ్చితంగా రాసి ఉండాలి. సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల సహాయం తీసుకుని పిల్లలని బడిలో చేర్పించాలి. గ్రామాలలో ఉండే అంగన్వాడి సెంటర్లు నుండి ఒకటో తరగతికి అర్హత గల పిల్లలను గుర్తించి వారిని స్కూల్లో చేర్పించుకోవాలి. పాఠశాల లెవెల్ ఏఏపిసి సభ్యులను మరియు తల్లిదండ్రులను, ఆశ వర్కర్లను తదితర వారిని భాగస్వామ్యం చేసుకొని పిల్లలను చేర్చుకునే విధంగా మోటివేషన్ చేయాలి. పాఠశాల లో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఐన ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, 2 జతల ఏకరూప దుస్తులు, ఉపకార వేతనాలు, మధ్యాహన్న భోజనం, ఏఏపిసిల ద్వారా మౌలిక సదుపాయాల కల్పన తల్లి దండ్రులకు తెలియజేయాలి అని ఉపాధ్యాయులకు తెలిపారు. కార్యక్రమంలో వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## ఆలిండియా స్థాయి నీట్ ఫలితాల్లో సత్తా చాటిన కల్వకుర్తి విద్యార్థిని



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణం వడ్డెరబస్తీకి చెందిన దేరంగుల చంద్రమౌళి కుమార్తె దేరంగుల నందిని అలిండియా నీట్ ఫలితాల్లో సత్తా చాటింది. బుధవారం విడుదలైన నీటి ఫలితాల్లో నందిని ఆల్ ఇండియా స్థాయిలో 413 మార్కులతో ర్యాంకు సాధించింది. నిరుపేద కుటుంబానికి చెందిన నందిని ఆల్ఇండియా నీట్ ఫలితాల్లో ర్యాంక్ సాధించిన సందర్భంగా తెలంగాణ లెక్చరర్స్ ఫోరం టిఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ, సదానందం గౌడ్ ,న్యూఎరా కళాశాల ప్రిన్సిపాల్ సత్యం విద్యార్థిని నందిని ని శాలువా ,బొకేతో సన్మానించారు, టిఎల్ఎఫ్ అండగా ఉంటుందని పేర్కొన్నారు, ఈ సందర్భంగా విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నతమైన స్థానంలోకి ఎదిగి తల్లిదండ్రులు గర్వపడేలా జీవించాలని రామకృష్ణ పేర్కొన్నారు, ఆలిఇండియా ర్యాంకు తెప్పించడంలో కీలకపాత్ర పోషించిన న్యూ ఏరా గర్ల్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ సత్యం ని రామకృష్ణ అభినందించారు. తల్లిదండ్రులు దేరంగుల చంద్రమౌళి రమణమ్మలు ఆనందం వ్యక్తం చేశారు

## మాదిగల జనసభ కరపత్రం విడుదల



**పాలమూరు మేజర్న్యూస్:** మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో రూపొందించిన మాదిగ జనసభ కరపత్రాలను ఆ సంఘం నాయకులు మెట్ట యాదయ్య బుర్ర సురేష్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ దగ్గర ఉన్న ఎస్సీ కమ్యూనిటీ గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మాదిగ చేసి జిల్లా అధ్యక్షులు బొర్రా సురేష్ మాట్లాడుతూ మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ ఈనెల 9న జడ్చర్ల జడ్చర్ల పట్టణంలో సాయంత్రం నాలుగు గంటలకు జనసభ యాత్ర సభ నిర్వహిస్తున్నామన్నారు. డాక్టర్ పిడమర్తి రవి హాజరుకానున్న ఈ సభలో ఉమ్మడి జిల్లా లో మాదిగలు, మాదిగ జే.ఏ.సి, అనుబంధ సంఘాల రాష్ట్ర,జిల్లా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డమీద గోపాలకృష్ణ, జిల్లా కార్యదర్శి సీనియర్ జర్నలిస్టు దిలీప్ కుమార్, అరుణ్ కుమార్, నాయకులు సుమన్, పులిజాల విజయకుమార్, విద్యాసాగర్, దేవరకొండ గోపాల్,చంద్రశేఖర్, అజయ్ కుమార్ పాల్గొన్నారు.

# గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు ఏర్పాట్లు పూరి

### - జిల్లాలో 14 పరీక్ష కేంద్రాలు - జిల్లా అదనపు కలెక్టర్/ పరీక్షల నోడల్ అధికారి అపూర్వ చౌహాన్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా అదనపు కలెక్టర్/ పరీక్షల నోడల్ అధికారి అపూర్వ చౌహాన్ తెలిపారు. గురువారం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి జిల్లాల అదనపు కలెక్టర్లు, అదనపు ఎస్పీలు, పోలీస్ నోడల్ అధికారులు, రీజినల్ కోఆర్డినేటర్ లు, జాయింట్ కస్టోడియన్ లతో జూన్ 9న నిర్వహించే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలకు సంబంధించి చేపట్టాల్సిన విధి విధానాల పట్ల వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ మాట్లాడుతూ, జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. టిజిపిఎస్సి చైర్మన్ సూచనల మేరకు పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్తు, టాయిలెట్స్, త్రాగునీరు ఉండే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పరీక్షలను పూర్తి పోలీసు బందోబస్తు మధ్య నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్షలకు జిల్లాలో 14 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పరీక్షల రీజినల్ కో-ఆర్డినేటర్ గా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్ విధులు నిర్వహిస్తున్నారని తెలుపుతూ, జిల్లాలో 5233 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు తెలియజేశారు. పరీక్షల పర్యవేక్షణకు ముగ్గురు రూట్ అధికారులను, నలుగురు ఫ్లైయింగ్ స్క్వాడ్లను 14 మంది అబ్జర్వర్లను, 14 మంది వివిధ శాఖల అధికారులను, 51 మంది ఇతర అధికారులను నియమించి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కలెక్టర్ కార్యాలయం నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో టిజిపిఎస్సి రీజనల్ కోఆర్డినేటర్ రామ్మోహన్, డి.ఎస్.పి. నరేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లలను బడిలోనే చేర్పించాలి



**ఐజ మేజర్న్యూస్:** బడి ఈడు పిల్లలు బడిలోనే చేర్పించాలని మండల విద్యాధికారి నరసింహులు పేర్కొన్నారు. గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాల ఉత్తనూరు గ్రామం నందు ఏ.ఏ పీ సి., సభ్యులు ఎస్.హెచ్., జి సభ్యులు గ్రామస్థాయి వి.వో లతో ఎంఈఓ నరసింహులు సమావేశమై ప్రతిజ్ఞ మరియు ర్యాలీ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన బడిబాట కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని ప్రభుత్వ పాఠశాలలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి సౌకర్యాలను మరియు కల్పిస్తున్న వసతులను గురించి వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అభివృద్ధికి గ్రామస్తుల మరియు ఏఏపీసి సభ్యుల సహకారం ఎంతైనా అవసరమని అన్నారు. బడి ఈడు పిల్లల్ని బడిలో చేర్పించాలని, ఆవాస ప్రాంతాలలో బాల కార్మికులు లేకుండా చూడాలని, పాఠశాలలోని విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందించాలని, మధ్యాహ్నం భోజనంలో పౌష్టికాహారం అందేలా చూడాలని కోరడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఈ బడిబాట కార్యక్రమాన్ని తెది:- 06.06.2024 నుండి 19.06.2024 వరకు షెడ్యూల్ ప్రకటించడం జరిగిందని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాలను ప్రతి పాఠశాలలో గ్రామంలో నిర్వహిస్తూ, విద్యాభివృద్ధికి కృషి చేయాలని చెప్పి కోరడం జరిగింది. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిమ్మారెడ్డి గారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని సౌకర్యాలను గ్రామస్తులకు వివరిస్తూ, ప్రతి పిల్లవాడిని బడికి పంపాలని గ్రామస్తులను కోరడం జరిగింది. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సర్వేశ్వర చారిసార్ మాట్లాడుతూ ఉత్తనూర్ గ్రామంలోని ఆరు సంవత్సరాల వయసు పిల్లలని నమోదు చేయించాలని, అంగనవాడిలోని ఐదు సంవత్సరాల పూర్తయిన పిల్లల్ని పాఠశాలల్లో చేర్పించాలని కోరితూ, పిల్లలకు నాణ్యమైన విద్యను అందించే విధంగా కృషి చేస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్తనూరు ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తిమ్మారెడ్డి సర్వేశ్వరాచారి ఉపాధ్యాయులు ఏబేలు , లక్ష్మిరెడ్డి మల్లేష్ రవి , చాణిక్య విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## వ్యవసాయ అధికారులతో సమావేశం నిర్వహించిన ఎంపీపీ విజయ్ కుమార్




**ధరూర్ మేజర్ న్యూస్:** గట్టు మండల పరిషత్ కార్యాలయం నందు మండల వ్యవసాయ అధికారి ,విద్యుత్ ఏఈ మరియు వ్యవసాయ విస్తరణ అధికారులతో వచ్చే వ్యవసాయ సీజన్కు వ్యవసాయ అవసరాల గురించి రైతులకు సరిపడా ఎరువులు సరఫరా చేయాలని కావలసిన విత్తనాలు ,మందులను ఇప్పటికే ఇండెంట్ పెట్టి తెప్పించాలని గ్రామాలలో రైతు వేదికలలో అందుబాటులో ఉండి రైతులకు కావలసిన వ్యవసాయ సూచనలు చేస్తూ రైతులకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. విద్యుత్ ఏ ఈ మీ సిబ్బందిని ఎప్పుడు గ్రామాల్లో విద్యుత్ సరఫరాల్లో ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు రైతులకు కావలసిన నాణ్యమైన కరెంటును సరఫరా చేయాలన్నారు ఏ చిన్న పాటీ గాలి వర్షం వచ్చిన కరెంటు సమస్యలు ఎక్కువగా అవుతున్నది కనుక ఆ పరిస్థితి రాకుండా విద్యుత్ సిబ్బంది ముందే తగు జాగ్రత్తలు తీసుకుని అంతరాయం ఏర్పడకుండా చూడాలన్నారు .డీడీలు కట్టిన రైతులకు వెంటనే కావలసిన విద్యుత్ మెటీరియల్ ను ఈ సీజన్ కి అందించాలన్నారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి హనుమంత్ రెడ్డి మండల పరిషత్ సూపర్డెంట్ రఘునందన్ రావు మండల విద్యుత్ ఇంజనీర్ చెన్నయ్య అన్ని క్లస్టర్ గ్రామాల వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమంలో భాగంగా టాంగాపూర్ ఎంపీపీ ఎస్ పాఠశాలను సందర్శించిన ఎంఈఓ





**అచ్చంపేట మేజర్న్యూస్:** బడిబాటలోభాగంగా మండల విద్యాధికారి రామారావు గురువారం అచ్చంపేట పట్టణంలోని రంగాపూర్ కాలనీలో గల ఎంపియుపిఎస్ పాఠశాలను సందర్శించారు. బడి బాటలో భాగంగా విద్యార్థులను పాఠశాలలో చేర్చుకోవటం జరిగిందని. అనంతరం మండల విద్యాధికారి ఉపాధ్యాయులకు బడి బాట గురించి సమీక్ష సమావేశం నిర్వహించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, గణేష్ ఉపాధ్యాయులు, ప్రణయమ్మ, శ్యామల, సుష్మిత, సింధూరి, స్టాంగ్ టీచర్ రఘునాథ్ రెడ్డి మరియు సి ఆర్ పి స్వాతి పాల్గొన్నారు.

## అమావాస్య ప్రత్యేక పూజలు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని ఘంట మఠం శివాలయంలో అమావాస్య దినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పూజారులు విశ్వం గిరిజ శంకర్ తదితరులు పాల్గొన్నారు అదేవిధంగా మండల పరిధిలోని బుద్ధారం గండి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు మధ్యాహ్నం 12 గంటలకు పల్లకి సేవ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పూజారులు భక్తులు పాల్గొన్నారు.

## గ్రామాలలో బడిబాట కార్యక్రమం



**చిన్నంబావి మేజర్ న్యూస్:** నేటి నుంచి బడిబాట కార్యక్రమాన్ని విద్యాశాఖ చేపట్టింది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచేందుకు ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థుల కోసం వెతుక్కుంటూ తమ పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. ఈ మేరకు ప్రత్యేక బృందాలను నియమించి జల్లెడ పడుతున్నారు. తమ పాఠశాలల్లో అందిస్తున్న విద్యను వివరిస్తూ రాయితీల వల విసురుతూ పిల్లల తల్లిదండ్రులను ఆకర్షిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యనభ్యసించే విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం బడిబాట కార్యక్రమాన్ని చేపట్టింది. నేటి నుంచి 19వ తేదీ వరకు విద్యాశాఖ అధికారులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు . ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచేందుకు ప్రభుత్వం ఏటా 'ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట' కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా 2024-25 విద్యా సంవత్సరంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో పాఠశాల వయస్సు పిల్లలను ప్రధానంగా ప్రాథమిక పంచాయతీల ఆధారంగా గుర్తిస్తారు. ప్రభుత్వ విద్యలో నాణ్యత, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను తల్లిదండ్రులకు వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. అలాగే స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకుని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు,టీచర్స్,అంగన్వాడీ టీచర్స్, మహిళ సంఘాల సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో లైన్ మెన్‌కు తీవ్ర గాయాలు



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలో పనిచేస్తున్న లైన్ మెన్‌కు గురువారం విద్యుత్ షాక్ తో తీవ్ర గాయాలైన సంఘటన చోటు చేసుకుంది వివరాల్లోకి వెళ్తే కంసాన్ పల్లి గ్రామానికి చెందిన దాసరి రఘు మండల కేంద్రంలో లైన్‌మెన్‌గా పనిచేస్తు విధి నిర్వహణలో భాగంగా మద్దూరు మండలం లోని ఖాజిపూర్ పక్కన లైన్ సరిచేస్తుండ ఒక్కా సారి విద్యుత్ షాక్ తగలడంతో కాళ్ళకి చేతులకి తీవ్రగాయాలు కావడంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదారాబాద్ ఆసుపత్రి తరలించినట్లు సహచర లైన్ మెన్ రాము తదితరులు తెలిపారు.

## నౌరోజీ క్యాంప్ పాఠశాలలో విద్యార్థులకు దుస్తులు పంపిణీ



**ఐజ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నౌరోజి క్యాంప్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు భద్రయ్య ఆధ్వర్యంలో ఏఏపీసి చైర్మన్ మరియు మెంబర్లు విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అన్నారు బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండేలా గ్రామస్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# వేతన తిప్పలు తప్పవా?

**- కార్మికులకు మూడు నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి**
**- తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్**
**- ఎమ్మెల్యే మేఘారెడ్డికి వినతిపత్రం సమర్పించిన ఏఐటీయూసీ ప్రతినిధి బృందం**




**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ ,సూపర్వైజర్ కార్మికులకు పెండింగ్లో ఉన్న మూడు నెలల వేతనాలు తక్షణమే చెల్లించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ విజ్ఞప్తి చేశారు. ఆసుపత్రి కార్మికులకు మూడు నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని, కార్మికులను వేధింపులకు గురి చేస్తున్న అంబియన్స్ ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐటియుసి ప్రతినిధి బృందం గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ.... అంబియన్స్ ఏజెన్సీ ఆసుపత్రి కార్మికులకు వేతనాలు అందించడంలో తీవ్రమైన అలసత్వం ప్రదర్శిస్తున్నారని ఆయన అన్నారు. సంబంధిత ఏజెన్సీ నిర్వాహకులను అనేక పర్యాయాలు అడుగుతున్న దాటా వేసే సమాధానం చెబుతున్నారని , మూడు నెలలుగా వేతనాలు చెల్లించకపోతే కార్మికుల జీవనం సాగేది ఎలా అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ నెల వరకు వేతన బడ్జెట్ విడుదల చేసిన కార్మికులకు వేతనాల తిప్పలు తప్పడం లేదని అన్నారు. విచారణకు వేతనాలకు సంబంధం లేకుండా తక్షణమే వేతనాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వనపర్తి జిల్లా అధ్యక్షులు శ్రీరాములు, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ , సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రమేష్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు కురుమయ్య , కొండన్న తదితరులు పాల్గొన్నారు.

## వచ్చేనెల 3 నుంచి 6 వరకు ఇండోర్ స్టేడియంలో రాష్ట్రస్థాయి సెటిల్ బ్యాడ్మింటన్ టోర్నీ

### - ఎండిబీఏ అధ్యక్షులు ఎస్. శ్యాంసుందర్ గౌడ్



**పాలమూరు మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని అండోర్ స్టేడియంలో వచ్చేనెల 3 నుంచి 6వ తేదీ వరకు అండర్-19 బాల, వాలికల రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ టోర్నీ నిర్వహిస్తున్నామని మహబూబ్నగర్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ (ఎండీబీఏ) అధ్యక్షుడు ఎస్.శ్యాంసుందర్ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో తొలిసారిగా జిల్లాలో రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ టోర్నీ నిర్వహస్తున్నట్లు తెలిపారు. గతంలో జిల్లా కేంద్రంలో ఇండర్ స్టేడియం లేకపోవడం వల్ల రాష్ట్రస్థాయి టోర్నీ నిర్వహించలేని పరిస్థితి ఉందన్నారు. మాజీ క్రీడాశాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ హయాంలో జిల్లా కేంద్రంలో ఇండోర్ స్టేడియం ఏర్పాటైందని, దీంతో ఇక్కడ టోర్నీ నిర్వహించడానికి అవకాశం ఏర్పడిందన్నారు. ఈ టోర్నీలో తెలంగాణలోని ఉమ్మడి జిల్లాల నుంచి 120 నుంచి 150 మంది క్రీడాకారులు, 12 నుంచి 15 మంది అఫీషియల్స్ పాల్గొంటున్నారని వసతి, భోజన సౌకర్యం కల్పిస్తున్నమన్నారు. టోర్నీ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, క్రీడావ్యవహారాలశాఖ సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి, శాట్ చైర్మన్ శివసేనారెడ్డి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి పుల్లెల గోపిచంద్ హాజరవుతారని తెలిపారు. సమావేశంలో బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ జాయింట్ సెక్రటరీ, ఎండీబీఏ ప్రధాన కార్యదర్శి ఎల్. రవికుమార్, కార్యనిర్వాహక కార్యదర్శి సాదత్ ఖాన్, ఉపాధ్యక్షులు హామెద్ అలీ, శివప్రసాద్ పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించిన ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం నందు గురువారం బడి బాట కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించరు. ఈనెల 6వ తేదీ నుండి నిర్వహించబోయే 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన బడిబాట కార్యక్రమం పై మండల స్థాయి అధికారులు ఎంపీడీవో శంకర్ నాయక్, ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. అనంతరం ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ ప్రణాళిక ప్రకారం జూన్ 6వ తేదీ నుండి 19వ తేదీ వరకు ప్రతిరోజు మండల పరిధిలోని గ్రామాలలో ఆ గ్రామ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అలాగే ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, లు కలిసి గ్రామంలో ప్రతి ఇంటిని సందర్శించి బడి ఈడు ఉన్న పిల్లలను అందరిని బడిలో చేరే విధంగా తల్లిదండ్రులకు వివరించి చెప్పాలన్నారు, ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని రకాల వసతులు అనగా ఉచిత పుస్తకాలు, నోట్ బుక్స్,ఉచిత యూనిఫామ్,విద్యార్థుల మధ్యాహ్న భోజనం మొదలైన అంశాల గురించి చెప్పాలన్నారు. పిల్లల చదువు కోసం తల్లితండ్రులు ప్రవేట్ పాఠశాల కు వృధా ఖర్చు చేయకుండా అన్ని వసతులు ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు పంపాలి అని అర్థం చేసుకునే విధంగా వివరించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాల , ప్రాథమిక ఉన్నత పాఠశాల , ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,బాల్ రెడ్డి,ప్రసాద్ గౌడ్, అంగన్వాడీ టీచర్లు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లు, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## మీ పిల్లల్ని సర్కారు బడులకే పంపండి - బడిబాటలో ఉపాధ్యాయులు



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** ఉచిత విద్యను అందించే సర్కారుబడులకే పిల్లల్ని పంపించాలని పలు పాఠశాలల ఉపాధ్యాయులు తల్లిదండ్రులను కోరారు. జడ్చర్ల మండలంలోని పలు గ్రామాల్లోని ప్రభుత్వ బడుల ఆధ్వర్యంలో గురువారం జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద ఆదిరాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కలిసి గ్రామంలో ర్యాలీ, సమావేశం నిర్వహించారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదవడం వల్ల విద్యార్థులకు అనేక ప్రయోజనాలున్నాయని అన్నారు. ఫీజులు మిగులుతాయనీ, ఖర్చులుండబోవు, నాణ్యమైన చదువులు ఉంటాయని, ఒత్తిడి లేని చదువు, అర్హులైన ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ క్లాస్ రూమ్ క్రీడా ప్రాంగణం, ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుందని వివరించారు. త్రిపుల్ఐటీ బాసరలో ఆరేండ్ల ఇంట్రిగేటెడ్ బీటెక్ ప్రవేశాలకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. బడిఈడు పిల్లల్లో పౌష్టికాహార సమస్య ఉందని.. అందుకే ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం తో పాటు గుడ్లు, అరటి పండ్లు ఇస్తున్నామన్నారు. ప్రభుత్వ బడుల్లో విద్యార్థులను చేర్పించాలనీ, ఫీజుల బారినుంచి ఉపశమనం పొందాలని తల్లిదండ్రులకు సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటయ్య, కృష్ణనాయక్, తాహెర్, సరస్వతి, నర్సింగ్ రావు, నాగేంద్రం, రవి, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పాత బజార్ 17 వ వార్డుకు చెందిన దుద్దెల నరసమ్మ గురువారం మృతి చెందింది. అదే వార్డుకు చెందిన ఆర్ బి రవి సాగర్, ధర్మేంద్రలు ఈ విషయాన్ని ఎమ్మెల్యే తూడిమేఘారెడ్డికి తెలుపగా వెంటనే స్పందించిన ఆయన నరసమ్మ అంత్యక్రియల నిమిత్తం రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారు. వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కా కుల సతీష్, కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, కృష్ణశేఖర్‌లు దుద్దెల నరసమ్మ మృతదేహానికిపూలమాలలువేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారు భరోసా ఇచ్చారు.

## పిడుగుపాటుకు మహిళా మృతి : మరో ఇద్దరికి గాయాలు



**వెల్దండ :** మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన రైతు కృష్ణయ్య. తన భార్య జంగమ్మ. అత్త అంజమ్మతో కలిసి. గురువారం తన వ్యవసాయ పొలంలో విత్తనాలు నాటుతుండగా వర్షం. పడుతుండడంతో. చెట్టు కిందికి వెళ్లారు. అంతలోనే వర్షంతో పాటు పెద్ద శబ్దంతో పిడుగు పడటంతో అంజమ్మ .అక్కడికక్కడే మృతి చెందింది. పక్కనే ఉన్న భర్త కృష్ణయ్య. మృతురాలి తల్లి అంజమ్మ.లు. అపస్మారక స్థితిలో గాయపడి ఉండడంతో. వారిని గమనించిన ఇరుగుపొరుగు రైతులు. కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృత్తురాలు జంగమ్మకు. ఒక కొడుకు. కూతురు. ఉన్నారు ఆమె మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి

## పిడుగు పాటుకు బర్రె మృతి



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:**మండల పరిధిలోని తీగలపల్లి గ్రామానికి చెందిన నెత్తి కొప్పుల ఇందిరమ్మవెంకట సామి యొక్క బర్రె పిడుగు పాటుకు మృతి చెందిన సంఘటన విషయం ఆ రైతు కుటుంబంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది.ఇటీవలే 80వేల రూపాయలతో బర్రెలు కొనుగోలు చేసి పాలు పోసి కుటుంబం పోషించుకునే వారు అని స్థానికులు చెబుతున్నారు.గురువారం భారీ ఉరుములు మెరుపులతో కూడిన వర్షానికి మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు.ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఎక్కడ ఏం జరిగుతుందో అని ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ఉన్నా కూడా ఇలాంటి సంఘటనలు జరగకుండా ఎవరూ ఆపలేరు.ఇందిరమ్మవెంకట సామి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## కారు చెట్టుకు ఢీకొని మహిళ మృతి : ముగ్గురికి గాయాలు







**వంగూరు మేజర్‌న్యూస్:** కారు అదుపుతప్పి చెట్టుకు ఢీకొనడంతో పద్మశ్రీ ( 49) అనే మహిళ మృతి చెందింది. పూర్తి వివరాల ప్రకారం హైదరాబాద్ ఎల్బీనగర్ కు చెందిన నలుగురు శ్రీశైలం వెళ్లి తిరిగి వస్తుండగా బుధవారం రాత్రి మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గేట్ సమీపంలోని ఆరె మైసమ్మ ఆలయం వద్ద ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్ టేక్ చేసేందుకు ప్రయత్నించగా అదుపుతప్పి కారు చెట్టుకు ఢీ కొట్టింది. కారులో ప్రయాణిస్తున్న నలుగురిలో పద్మ శ్రీ చనిపోగా ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై మహేందర్ పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకొని గాయపడిన వారిని ప్రభుత్వఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కళాశాల కాంపౌండ్ వాల్ నిర్మించిన కాంట్రాక్టర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### - పి.జికళాశాల ప్రహరీ గోడను పునర్ నిర్మించాలి. బి.ఎస్. పి,బి.ఎస్.ఎఫ్ డిమాండ్



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నెల్లికొండసమీపంలో ఉన్నటువంటిసైన్స్, డిగ్రీ మరియు పి.జికళాశాల ప్రహరీ గోడను పునర్ నిర్మించాలని బి.ఎస్. పి ,బి.ఎస్.ఎఫ్ డిమాండ్ చేశారు. గురువారం ఉదయం కురిసిన వర్షాలకు నెల్లికొండ సమీపంలో వున్న టువంటి కళాశాల యొక్క ప్రహరీ గోడ కూలిపోయినటు వంటి ప్రదేశాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ అసెంబ్లీ సహాయ కార్యదర్శి సి. కళ్యాణ్ మరియు బహుజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుడు కే. రామకృష్ణలు మాట్లాడుతూ.. కళాశాల యొక్క ప్రహరీ గోడ నిర్మించిన అతి తక్కువ సమయంలోనే కూలిపోవడం చాలా దౌర్భాగ్యమైన పరిస్థితి అని అన్నారు. అదేవిధంగా కళాశాల భూమి ఐదు ఎకరాల 10 గుంటల కు గానూ ప్రస్తుతం నాలుగు ఎకరాలకు మించి లేదని ఆరోపణలు ఉన్నాయి. నిర్మించే క్రమంలో నే వాస్తు, దోషం అనే పేరుతో కోట్లు విలువ చేసే సుమారు ఎకరం స్థలము ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడం చాలా బాధాకరమైన పరిస్థితి అని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలోని ముఖ్య నేతలు రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కుమ్మక్కై కళాశాల భూమి తక్కువగా ఉంది అని ఆరోపణలు ఉన్నాయని అన్నారు. కళాశాల నిర్మించే క్రమంలో అధికారుల నిర్లక్ష్యం వల్లనే దౌర్భాగ్యమైన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అదేవిధంగా నిర్మాణానికి కాంపౌండ్ వాల్ కు సంబంధించి బిల్లులు సైతం రెండేళ్ల కిందనే మంజూరైనట్లు ఆరోపణలు కూడా ఉన్నాయి. కాబట్టి ఈ ప్రహరీ కూడా నిర్మాణంలో కాంట్రాక్టర్ , మరియు అధికారుల పైన ప్రభుత్వం చర్య తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా తక్షణమే కూలిపోయినటువంటి ప్రహరీ గోడ నిర్మాణాన్ని సంబంధిత అధికారులు దీన్ని పూర్తిస్థాయిలో విచారించి కాంట్రాక్టర్ పైన మరియు కుమ్మక్కైనటువంటి అధికారుల పైన విచారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. మరియు నాసిరకంగా నిర్మించడం చాలా సిగ్గుచేటు అని అన్నారు. అదేవిధంగా ఈ కళాశాల భవనానికి ప్రభుత్వం నుంచి ఎంత భూమి కేటాయించడం జరిగింది, కేటాయించిన స్థలానికి ఎంత తక్కువ ఉందో పూర్తిస్థాయిలో అధికారులు మరియు ప్రభుత్వం తక్షణమే చొరవ తీసుకొని విచారించాలని కేటాయించిన భూమి కంటే తక్కువగా ఉన్న యెడల చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్లు కేవలం బిల్లులకోసం, ప్రభుత్వ ధనాన్ని తమ జేబులు నింపుకునేటందుకు కోసమే పరిమితం మైందని అన్నారు. గతంలోనే ఈ కళాశాల నిర్మాణం జరుగుతున్న సందర్భంలో అనేక ఆరోపణలు వచ్చినప్పటికీ అధికారులు పట్టించుకోకవడం చాలా సిగ్గుచేటు అని అన్నారు. కాబట్టి తక్షణమే ఈ సమస్యను విచారించి దౌర్భాగ్యానికి కారకులు అయినటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేనియెడల అన్ని ప్రజా సంఘాలు ,విద్యార్థి సంఘాలు కలుపుకొని ఉద్యమాలను ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ నాయకులు నాగర్ కర్నూల్ టౌన్ అధ్యక్షుడు బుషపాగ మధు, శ్రీకాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### - వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయి...ఒకవేళ ఇంతటితో కలిసుంటామని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే అవి సమసిపోతాయి

### - రాజీమార్గమే రాజమార్గమం - జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జూన్ 8వ తేదీన జాతీయ లోక్ అదాలత్ జరుగుతున్న సందర్భంగా జిల్లాలో వివిధ రకాల రాజీపడదగు కేసులలోని కక్షిదారులకు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ విజ్ఞప్తి చేస్తూ ఒక ప్రకటనను విడుదల చేశారు. ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో జూన్ 8వ తారీఖు వరకు నారాయణపేట, కోస్గి కోర్టులలో "నేషనల్ లోక్ అదాలత్" సందర్భంగా కక్షిదారులకు అందుబాటులో ఉంటారని తెలిపారు. మీకు తెలిసిన వాళ్లపై ఏమైనా కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులను పూర్తిగా క్లోజ్ చేయడం జరుగుతుందని అన్నారు. రాజీ పడదగిన కేసుల్లో ఉన్న వారు చిన్నచిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకోవద్దని ఒకే గ్రామంలో ఉండేవారు ఎప్పుడు కలిసిమెలిసి ఉండాలని, కాబట్టి రాజీమార్గం రాజా మార్గమని ఎస్పీ తెలిపారు. యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, కరోనా సమయంలోని కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు ఇతర రాజీ పడదగు కేసులలో ఈ నేషనల్ లోక్ అదాలత్లో రాజీ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చని ఎస్పీ అన్నారు. కాబట్టి ఈ అవకాశాన్ని కేసులలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరని కోరారు. దీనికోసం ఫిర్యాదు దారుడు, నేరస్తులు అందరూ తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని సంబంధిత కోర్ట్/ప్రదేశంలో హాజరుకావాలని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా బాధితులకు మంచి అవకాశం అని దిని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ తెలిపారు.

## ఉపాధి హామీ రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి





**కృష్ణ మేజర్ న్యూస్ :** హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జూన్ 10 సోమవారం రోజు ఉపాధి హామీ రాష్ట్ర సదస్సు ను విజయవంతం చేయాలని ఉపాధి కూలీలకు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి దేవప్ప పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని గుడేబల్లూర్ లో ఉపాధి కూలీల పని ప్రదేశంలో రాష్ట్ర సదస్సు కరపత్రం విడుదల చేసి మాట్లాడారు ఉపాధి కూలీల రక్షణ, సమస్యల పరిష్కారానికి జరుగు సదస్సు కు ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి సీతక్క,అఖిల భారత కార్యదర్శి వెంకట్, ప్రముఖులు హాజరవుతారని పేర్కొన్నారు. మండలంలోని ఉపాధి కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు. తాయప్ప, మారెప్ప, రేణుక, పార్వతమ్మ, సుజాత, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## శ్రీ గుంటి పంచముఖి ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



**వనపర్తి రూరల్, మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని అచ్యుతాపురం సమీపంలో గల శ్రీ గుంటి పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో గురువారం అమావాస్య సందర్భంగా భక్తులు ఘనంగా పూజలు చేశారు. ఉదయం 6 గంటలకు మూలవిరాట్ కు అభిషేకాలు, తొమ్మిది గంటలకు గణపతి పూజ , సుబ్రహ్మణ్యేశ్వర పూజ, నవగ్రహ పూజలు, 11 గంటలకు మహా అభిషేకం, అర్చన, నైవేద్యం, మహా మంగళహారతి, మంత్రపుష్పం ఘనంగా నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు వితరణ చేశారు. ఈ అమావాస్య రోజున గుడికి వచ్చిన భక్తులకు కొత్తపేట వాస్తవ్యులు గుంటి చంద్రశేఖర్ ధర్మపత్ని భవ్య శ్రీ అన్న ప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్ధాంతి నవీన్ శర్మ, గురుస్వామి నరేందర్, ఆశన్న నాయుడు, సింగల్ విండో డైరెక్టర్ శివశంకర్ రెడ్డి, పార్థసారథి గౌడు, కృష్ణయ్య, ముమ్మాల శ్రీనివాసులు, నీలయ్య, ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఆర్ శ్రీనివాసులు, మల్లికార్జున, శేఖర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీడ్స్ విత్తనాలు అధిక ధరకు విక్రయిస్తే చర్యలు



ఐజ.మేజర్ న్యూస్ : విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అలంపూర్ తాలూకా టాస్క్ ఫోర్స్ టీం సభ్యులు నాగేశ్వరరావు హెచ్చరించారు. గురువారం ఐపట్టణంలోని కోరమండల్ దుకాణాన్ని ఆయన తనిఖీ చేశారు ఏపి సీడ్స్ విక్రయిస్తున్నారు అని క్షుణ్ణంగా ప్యాకెట్లను పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు ఒరిజినల్ రసీదులు తప్పనిసరిగా అందజేయాలని డీలర్లకు సూచించారు. రైతులకు నకిలీ విత్తనాలను అంటగడితే కఠిన చర్యలు తీసుకుంటామని వారిని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏవో శంకర్ లాల్, హెడ్ కానిస్టేబుల్ అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వరాలయంలో వైభవంగా అమావాస్య వేడుకలు



మక్తల్ మేజర్ న్యూస్ : మక్తల్ పట్టణంలోని ఆజాద్ నగర్ లో వెలసిన శ్రీ ఉమామహేశ్వరాలయంలో అమావాస్య వేడుకలు వైభవంగా జరిగాయి .గురువారం అమావాస్య సందర్భంగా స్వామివారికి తెల్లవారుజామున 4:30 గంటలకు మహాన్యాసపూర్వక అభిషేకం నిర్వహించారు.అమావాస్య ను పురష్కరించుకుని పలువురు భక్తులు స్వామి వారికి అభిషేకం చేయించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక అలంకరణ, భజన కార్యక్రమాలు జరిగాయి. మధ్యాహ్నం 1:00 గంటకు మహా మంగళహారతి అనంతరం డాక్టర్ చింతకుంట లక్ష్మీనారాయణ అన్నదాన కర్తగా కార్యక్రమాన్ని చేపట్టారు .ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సిద్దిరామయ్య స్వామి, ఆలయ కమిటీ సభ్యులు బి.ఆంజనేయులు సూర్య , చిన్న కృష్ణయ్య , పోలేపల్లి అనంత కుమార్ ,బి.శ్రీనివాసులు, నారాయణరెడ్డి ,వి.అంజయ్య ,సివి.నాని,సివి.ప్రవీణ్, గుడిగండ్ల శ్రీనివాస్ రెడ్డి,అభిలాష్ , వంశీ,జానమోళ్ల పాపిరెడ్డి, అమరచింత శివరాం తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐ దరఖాస్తుల ఆహ్వానం



అమ్రాబాద్, మేజర్‌న్యూస్: నల్లమల్ల అడవి ప్రాంతంలో మంచి వాతావరణంలో ఐటిఐ ఉన్నది మున్నూరులో ప్రభుత్వ ఐటిఐ కాలేజీలో 2024 2025 సంవత్సరంలో జాయిన్ కావడానికి అందరికీ సీట్లు కలవని ఐటిఐ ప్రిన్సిపాల్ జయమ్మ తెలిపారు ఆన్లైన్లో ఈనెల 10వ తారీకు వరకు అప్లై చేసుకోగలరని ప్రిన్సిపాల్ చెప్పడం జరిగింది ఆన్లైన్లో చేసుకునేటప్పుడు మీ యొక్క మొబైల్ నెంబరు పెట్టుకోగలరు వేరే నెంబర్లు పెడితే ఆ మెసేజ్ మీకు రాదు ఇలా కొంతమంది విద్యార్థులు వేరే నెంబర్లు పెడుతూ మాకు సీట్లు రాలేదు అని అనుకుంటున్నారు అలా చేయడం వల్ల ఐటిఐలో విద్యార్థులు సీట్లు కోల్పోతున్నారు కాలేజీలో జైన్ అయ్యేటప్పుడు ఆధార్ కార్డు బోనఫైడ్ టెన్త్ క్లాస్ మేమో క్యాస్ట్ సర్టిఫికెట్ ఇన్కమ్ సర్టిఫికెట్స్ మీ వెంట తెచ్చుకోవాలని ఐటిఐలో అన్ని గ్రూప్ స్ ఇక్కడ ఉన్నాయి అని ప్రిన్సిపాల్ జయమ్మ చెప్పారు

## పార్లమెంటు సభ్యుడు మల్లురవిని కలిసిన కోట్ల రాజేష్




నవాబ్ పేట మేజర్ న్యూస్ : నాగర్ కర్నూల్ నుండి పార్లమెంట్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ఏఐసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ మల్లురవిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కోట్ల రాజేష్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.బుధవారం ఉదయం ఆయన నివాసంలో మర్యాదపూర్వం కలిసి పూల బొక్కేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కోట్ల రాజేష్ మాట్లాడుతూ రాజకీయాల్లో అపార అనుభవం కలిగిన నాయకుడు మల్లు రవి అని ఆకాంక్షించారు. ప్రజలకు మేలు జరిగే విధంగా అన్ని విధాల అభివృద్ధి చేస్తారని ఆశ భావం వ్యక్తం చేశారు.

# ఈనెల 9న గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

## - జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్





వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ : జూన్ 9న జరిగే గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నాహాలు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ తెలిపారు.గ్రూప్ 1 పరీక్షల నిర్వహణ, వానాకాలం పంట సాగు పై గురువారం సాయంత్రం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ వనపర్తి జిల్లాలో ఏర్పాటు చేసిన 17 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. బయోమెట్రిక్ హాజరు తీసుకునేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులకు ఉదయం 9 గంటల నుండి10 గంటల వరకు పరీక్ష కేంద్రంలో అనుమతించడం జరుగుతుంది. ఉదయం 9.30 నుండి అభ్యర్థులకు బయోమెట్రిక్ హాజరు తీసుకునేందుకు, అభ్యర్థులను ఫ్రిస్కింగ్ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష కేంద్రంలో తీసుకురావడానికి అనుమతి లేదని, జిరాక్స్ కేంద్రాలు మూసి ఉంచే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలియజేశారు. పరీక్షల ప్రధాన పరిశీలకునికి తప్ప ఏ ఒక్కరూ పరీక్ష కేంద్రంలో సెల్ ఫోన్ తో వెళ్లడానికి వీలు లేదని తెలిపారు.వనపర్తి జిల్లాలో అవసరమైన మేరకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నకిలీ విత్తనాలను అరికట్టేందుకు ఇప్పటికే టాస్క్ఫోర్స్ బృందం ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. రైతులకు నకిలీ విత్తనాల పై అప్రమత్తత, వ్యవసాయ మెలుకువలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షను పకడ్బందీగా నిర్వహించేందుకు కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. వానాకాలం పంటల పై వివరిస్తూ సకాలంలో మంచి వర్షాలు కురవడానే కాకుండా నాణ్యమైన విత్తనాలు, సరిపడ ఎరువులు అందుబాటులో ఉన్నందున రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. లేబుల్ లేని, ప్యాకింగ్ లేని పత్తి విత్తనాలు కొనకుండా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రూపు 1 ప్రిలిమినరీ పరీక్షలను సజావుగా నిర్వహించాలని అందుకు అవసరమైన పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను సూచించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, ఆర్డీఓ పద్మావతి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే



శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ : శ్రీరంగాపురం మండల కేంద్రం లోని అంబేద్కర్ కాలనీ చెందిన కేశపాగ టైలర్ కురుమన్న అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయం మండల నాయకులు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకుపోగా మరణించిన కుటుంబానికి సానుభూతి తెలియజేయడం జరిగింది. దుఃఖంలో ఉన్న అట్టి కుటుంబాన్ని ఓదార్చవల సిందిగా ఎంఎల్ఏ మేఘా రెడ్డి కాంగ్రెస్ నాయకులను ఆదేశించడం జరిగింది. మరణించిన కుటుంబానికి శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ హరి రాజు ఆధ్వర్యంలో... మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జే ఆశన్న మరియు మండల నాయకులు యండి వహీద్ చేతుల మీదుగా 5000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ప్రభుత్వం తరుపున ఆకుటుంబాన్ని ఆదుకుంటామని మండల నాయకులు హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ హరి రాజు, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జే ఆశన్న, మండల కాంగ్రెస్ నాయకులు ఎం డి వహీద్ మరియు పసుల రాజవర్ధన్, పసుల ఈశ్వర్, సాయి నందన్, మరియు అంబేద్కర్ కాలనీవాసులు బి మునీందర్, జే దశరథ, జే రాముడు, తదితరులు పాల్గొని మృతదేహానికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

## కారోబార్ లక్ష్మయ్య జన్మదిన శుభాకాంక్షల వెల్లువ



నవాబ్‌పేట మేజర్‌న్యూస్: నవాబ్‌పేట గ్రామ పంచాయతీ లో కారోబార్ గా పనిచేస్తున్న లక్ష్మయ్య జన్మదిన వేడుకలను పురస్కరించుకొని పలువురు నాయకులు పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో మండల కేంద్రములోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో కేక్ కట్ చేసి శాలువా కప్పి సన్మానించి లక్ష్మయ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ లో కారోబార్ గా పనిచేస్తున్న లక్ష్మయ్య పని విధానం అతని మచ్చలేని ఉద్యోగి అందరితో సోదర భావంతో ఉంటారని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాంచంద్రయ్య హజహర్ అలీ శ్రీహరి కోట్ల రాజేష్ పుట్టి అంజయ్య పంచాయతీ కార్యదర్శి నరేష్ మైనోద్దీన్ చిర్ర నర్సింహులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీచుపల్లి రెసిడెన్షియల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఎర్రవల్లి మేజర్ న్యూస్ : జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం బీచుపల్లి రెసిడెన్షియల్ పాఠశాల 2004 పదవతరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం లో భాగంగా తమ మిత్రుడు కే. శ్రీ.డాక్టర్ మహేష్ జ్ఞాపకార్థం స్కూల్ లో ఫ్రిజ్, ప్రొజెక్టర్ మరియు ఇన్వర్టర్ లు పాటశాలకు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భముగా కొందరు మాట్లాడుతూ ఒకప్పటి విద్యకు ప్రస్తుతమున్న విద్యకు చాలా మార్పులు చెందాయని ప్రస్తుతము ప్రతీది కంప్యూటరైజ్ విద్య కావడం ఎన్నో ఫ్యూచర్స్ వల్ల పిల్లలు చాలా అభివృద్ధి చెందుతారని అందుకు వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండగా ఎటువంటి అంతరాయము కలుగకుండా ఇన్వర్టర్ , ప్రొజెక్టర్ , పిల్లల మెడికల్ అవసరాల కోసం ఫ్రిజ్ పాఠశాలకు ఇవ్వడం జరిగిందని ,ప్రస్తుత విద్యార్థులు రాబోయే తరానికి కాబోయే యువతరానికి ఒక గుర్తింపుగా ఉండాలని అన్నారు. ఈ సమావేశానికి ప్రస్తుత ప్రిన్సిపాల్ బి శ్రీనివాస్ , గత ప్రిన్సిపాల్ దేవానందం , ఉపాధ్యాయులు , సిబ్బంది పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండాలి - డిఈఓ రవీందర్



**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్:** గురువారం బడిబాట ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా నవాబుపేట మండలం ఇప్పటూరు గ్రామం, మహబూబ్నగర్ గ్రామీణ మండలం ఫతేపూర్ గ్రామాల్లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మరియు ఆధ్వర్యంలో నిర్వహించిన బడిబాట ర్యాలీ మరియు బడిబాట ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ మాట్లాడుతూ, బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండేటట్లు చూడాలని, ప్రాథమిక పాఠశాల మరియు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంబంధిత అంగన్వాడీ టీచర్లు, అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్ పర్సన్స్ మరియు గ్రామ పెద్దలు గ్రామ యువకులు అందరి సహకారంతో ప్రజాప్రతినిధుల సహకారంతో ఈ యొక్క బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా కృషి చేయాలని తెలిపారు. బడిబాట కార్యక్రమాలను ప్రోత్సహించే విధంగా తయారుచేసిన కరపత్రాలను పోస్టర్లను ఈ సందర్భంగా డిఇఓ గారు ఆవిష్కరించినారు. బుధవారం నుండి 19వ తారీఖువరకునిర్వహించనున్నబడిబాటకార్యక్రమంలో ఆవాస ప్రాంతంలో ఉన్న బడి ఈడు పిల్లలందరూ బడిలో చేరేటట్లుగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించినారు .ఇంతవరకు పాఠశాలలో ఎన్రోల్ కానటువంటి విద్యార్థులను, బడి మధ్యలో మానేసినటువంటి విద్యార్థులను గుర్తించి వారందరినీ కూడా పాఠశాలల్లో చేర్పించేటట్లు హెడ్మాస్టర్స్ కృషి చేయాలని సూచించారు. పాఠశాల ప్రారంభ దినోత్సవం జూన్ 12వ తేదీ నాడు విద్యార్థులందరికీ ఉచిత పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు నోటు పుస్తకాలు ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా ఇచ్చేటట్టుగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించినారు జూన్ 12వ తేదీ నాడు 100% అటెండెన్స్ నమోదు అయ్యేటట్టుగా విద్యార్థులను వారి తల్లిదండ్రులను ప్రోత్సహించాలని తెలిపారు. ఈసారి గత విద్యా సంవత్సరం కంటే కూడా ఎక్కువ మంది విద్యార్థులు పాఠశాలలో చేరేటట్లుగా కృషి చేయాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, సియంఒ డా. బాలు యాదవ్ బైకాని, యంయన్ఒ నాగ్య నాయక్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ వెంకటమ్మ, నర్సింహులు మహేష్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## డికె అరుణ విజయంకై శ్రమించిన బిజెవైఎం కార్యకర్తలకు ధన్యవాదాలు



**దామరగిద్ద, మేజర్ న్యూస్:** పార్లమెంట్ ఎలక్షన్ లో బిజెపి అభ్యర్థి డికె అరుణకు అత్యధిక ఓట్లు వేయించి విజయం సాధించెందుకు తపన వహించిన మండలం లోని ప్రతి ఒక్క బిజేవైఎం కార్యకర్తలు భాగస్వాములై పట్టుదలతో శ్రమించిన గ్రామ గ్రామాన కష్టపడిన బిజెవైఎం నాయకులు మండలంలో అన్ని గ్రామాల కార్యకర్తలకు బిజెవైయం యూవమోర్చ దామరగిద్ద మండల అధ్యక్షుడు కావాలి నారాయణ ధన్యవాదములు తెలియజేశారు.

## తిరుమలయ్య గుట్ట పై వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి





**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తిరుమలాయగుట్ట సమీపంలో గల శ్రీ ఆంజనేయ స్వామికి గురువారం అమావాస్య సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దర్శించుకుని, నైవేద్యం సమర్పించారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల భక్తులు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దగూడెం గ్రామస్తులు విష్ణువర్ధన్ రెడ్డి,సునీత కుటుంబం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం తిరుమలయ్య గుట్ట పైన ఉన్న వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని కొబ్బరికాయలు కొట్టారు. ప్రతి అమావాస్యకు తిరుమలయ్య గుట్ట వద్ద ఉన్న ఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం, భజనలు, కోలాటాలు, బొడ్డెమ్మలు జరుగుతు ఉంటాయని, భక్తి భావాన్ని పెంపొందించుకునేందుకు గ్రామాలలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దగూడెం గ్రామస్తులు, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట ఏరియా హాస్పిటల్లో రెండవ రోజు ఉచిత సర్జికల్ క్యాంపు

### - పేర్లు నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆపరేషన్ నిర్వహించాము - ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ





**అచ్చంపేట మేజర్ న్యూస్ :** స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో అచ్చం పేట ప్రభుత్వ ఏరియా ఆసుప త్రిలో చేపట్టిన సర్జికల్ ఆపరేషన్ కార్యక్రమం విజయవం తంగా ముగిసింది. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ రెండవ రోజు పేర్లు నమోదు చేసుకున్న పేషెంట్లకు ఉచిత ఆపరేషన్లు చేయడం జరిగి%శీ%దని,ఇప్పటివరకు ఈ మధ్యాహ్నం వరకు 25 సర్జరీలు చేసిన వైద్యులు. హెర్నియా, గర్భసంచి కణితులు, శరీరం పైన ఉన్నటువంటి గడ్డలను సంబంధించిన సర్జరీలు విజయవంతంగా చేయడం జరిగిందని అన్నారు.పేర్లు నమోదు చేసుకున్న ప్రతి ఒకరి కూడా ఇక్కడే ఆపరేషన్ చేయడం జరుగుతుందని, కాబట్టి ప్రజలందరూ కూడా అధైర్య పడవద్దని, పేరు నమోదు చేసుకొని ప్రతి ఒక్కరికి వైద్యం అందిస్తామని అన్నారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈమెగా క్యాంపుకు వస్తున్నటువంటి రోగులకు ఎవరికి కూడా ఇబ్బంది కలగకుండా అందరికీ అత్యంత జాగ్రత్త గా ఉచిత ఆపరేషన్లు చేసి సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రి వైద్య బృందం మరియు పారామెడికల్ స్టాఫ్ అందరు కూడా సమన్వయం చేసుకుంటూ ఈ యొక్క మెగా సర్జికల్ క్యాంపును విజయవంతం చేశారని అన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్‌లు ప్రారంభం

### - ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి మహమ్మద్ రియాజ్ హుస్సేన్



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** ప్రభుత్వ జూనియర్ కళాశాల 2024-25 కొత్త విద్యా సంవత్సరానికి అడ్మిషన్లను ప్రారంభించింది. అందుకు సంబంధించి కళాశాల కరపత్రాన్ని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి మహమ్మద్ రియాజ్ హుస్సేన్ చేతుల మీదుగా గురువారం అధికారికంగా విడుదల చేయడం జరిగింది. ఇందులో గత విద్యాసంవత్సరం వార్షిక ఫలితాల్లో డిస్టింక్షన్ మార్కులు సాధించిన విద్యార్థులు, కళాశాల విశేషాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇస్తున్న ప్రత్యేక ప్రోత్సాహకాలను ప్రస్తావించారు. ప్రిన్సిపాల్ పి.ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ నారాయణపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉర్దూ, తెలుగు, ఇంగ్లిష్ మీడియం అన్ని గ్రూపులు. ఎ%శీ%.పి.సి, బి.పి.సి., సి.ఇ.సి. మరియు %ఎజుజ% అందుబాటులో ఉన్నాయని అవసరమైన సబ్జెక్ట్ కోసం అర్హత, అనుభవజ్ఞులైన లెక్చరర్లు ఉన్నారు. కళాశాలలో ప్రవేశానికి ఎలాంటి రుసుము లేదని, ఉచిత విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు కూడా అందజేస్తామని,స్కాలర్‌షిప్ డబ్బును నేరుగా విద్యార్థి ఖాతాలో జమ చేస్తామని ఆయన తెలియజేశారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులందరూ ప్రభుత్వ కళాశాలలో ప్రవేశం పొందాలని ప్రిన్సిపాల్ విజ్ఞప్తి చేశారు. అంతకుముందు కరపత్రం దాతలు డాక్టర్ రెహమత్ ఖురేషీ, సయీద్ అహ్మద్ తాజ్, మున్సిపల్ సభ్యుడు యు.మహేష్, విద్యార్థి నాయకుడు ఫయాజ్ అహ్మద్ ఖురేషీలను ఘనంగా సత్కరించారు.

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి : ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి





**మక్తల్ మేజర్ న్యూస్ :** బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అన్నారు, గురువారం మక్తల్ మండల తహసిల్దార్ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహిస్తూ బడిబాట కార్యక్రమం పై అవగాహన కల్పించడం జరిగింది, ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పిల్లలను బడిలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని యంఈఓ అంగన్వాడీ టీచర్లు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లు పంచాయతీ సెక్రెటరీ లకు ఎమ్మెల్యే ఆదేశాలు ఇవ్వడం జరిగింది ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫాం%డ% మధ్యాహ్నం భోజనం వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని తల్లిదండ్రులకు వీటి గురించి వివరించి చెప్పాలని,బడిబాట కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర విద్యాశాఖ ప్రణాళిక ప్రకారం జూన్ 6వ తేదీ నుండి 19 తేదీ వరకు ప్రతిరోజు ప్రతి గ్రామంలో అధికారులతో పాటు పాఠశాల కమిటీ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, ప్రతి ఇంటిని సందర్శించి బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అధికారులను ఆదేశించడం జరిగింది, ఈ కార్యక్రమంలో యంఈఓ వెంకటయ్య, హెచ్ఎం అనిల్ గౌడ్, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పదర, ఉప్పునుంతల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

9059897456, 9440126456